నినాదం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం తెలంగాణ ప్రాంతీయం
28 అక్టోబర్ 2024

## పల్లె సీమల్లో సద్దుమణిగిన

# రాజకీయ వేడి....




- పల్లె పోరుకు మరింత సమయం..
- ఈ ఏడాది డిసెంబర్ వరకు కొనసాగనున్న కుల గణన
- రిజర్వేషన్లు ఖరారు అయ్యాక జరగనున్న ఎన్నికలు




**కోదాడ,అక్టోబర్ 27 (నినాదం న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికలు నవంబర్, డిసెంబర్లో జరుగుతాయని వివిధ రాజకీయ పక్షాలు హడావుడి చేశాయి. ప్రభుత్వం కూడా ఎన్నికలను నిర్వహించేందుకు సుముఖంగానే ఉంది. రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఎన్నికల ముందు బీసీలకు కుల గణన నిర్వహిస్తామని ప్రభుత్వము హామీ ఇచ్చింది. ఆ తర్వాత వివిధ పార్టీలలోని బీసీలు కుల గణన జరిగిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని ఆందోళనలు చేపట్టిన సంగతి తేలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులను కలిసి వినతి పత్రాలను కూడా అందజేశారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళన చేపట్టారు. అన్ని పార్టీలలోనే బీసీలంతా ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించారు. కుల గణన చేయకపోతే తమ సత్తా ఏమిటో ఎన్నికల్లో చూపిస్తామని బీసీ నేతలు సవాల్ విసిరారు. రాష్ట్ర జనాభాలో 50% పైగా బీసీలు ఉన్నప్పటికి నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సందర్భం ప్రకారం తమ సత్తా ఏమిటో నిరూపిస్తామని బీసీలు డంకా భజాయించి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి బీసీల ఐక్యతను చాటారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ పార్టీల బీసీలు ఒక్క తాటిపైకి వచ్చి బీసీలకు ఇచ్చిన హామీ నిలుపుకునేందుకు ప్రభుత్వము బీసీ కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. -మిగతా 2లో

## ఘనంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహం



**అల్వాల్, అక్టోబర్, 27(నినాదం న్యూస్)** మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె అను శ్రేయా ఆదిత్యల వివాహం శంషాబాద్‌లోని జిఎంఆర్ రేనాలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , తదితరులు హాజరై వధవరులను ఆశీర్వదించారు.



# చిల్లర కాంటాలతో చిత్తవుతున్న పత్తి రైతులు

- గ్రామాలలో విచ్చలవిడిగా అనాధికారిక కొనుగోలు
- పట్టించుకోని మార్కెట్ అధికారులు



**కాటారం అక్టోబర్ 27 నినాదం న్యూస్** ఎంతో కష్టపడి రైతులు పండించిన పత్తిని మార్కెట్‌కు తరలించి అమ్ముకోక ముందే చిల్లర వ్యాపారాలు గ్రామ గ్రామాన తిరిగి తక్కువ రేటుకు కొనుగోలు చేసి ట్రాలీలలో పత్తిని గద్దల్లా తన్నుకుపోతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన మార్కెట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కాటారం డివిజన్లలో రైతులు ప్రతి సంవత్సరం తెల్లబంగారం తమ ఇంట సిరులు కురిపిస్తుందనే ఆశతో ఎప్పటిలాగే అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. ఖరీఫ్ మొదలుకొని పంట చేతికి వచ్చే వరకు ఎన్నో ఇబ్బందులు పడుతూ పంట ఏరి ఇంటిలో నిల్వ చేసి మార్కెట్లకు తీసుకుపోయి అమ్మకుందామనే ఆలోచనలో ఉండగానే చిల్లర వ్యాపారులు గ్రామ గ్రామాన తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తామంటూ ట్రాలీలు, ఎలక్ట్రిక్ కాంటాలు సిబ్బందితో ఇంటింటికి తిరిగి బలవంతంగా పత్తి కొనుగోలు చేస్తున్నారు. తాత్కాలిక అవసరాలను గుర్తించిన రైతులు మార్కెటు పోతే ప్రయాణ ఖర్చులు ఇతర ఖర్చులు అవుతాయనే భావనతో ఇంటిముందుకు వచ్చిన కాళ్లబేరాన్ని ఎందుకు పోగొట్టుకోవాలనే ఆలోచనతో ఇంట్లో నిల్వ చేసిన పత్తిని మధ్య దళారి దొంగలకు తగలపెడుతున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుంటున్న దళారీ వ్యవస్థ మార్కెట్ రేటు కంటే క్వింటాకు రూ. 800 నుంచి 1200 తక్కువ కొనుగోలు చేయడమే కాకుండా ఎలక్ట్రిక్ కాంటాలతో దర్జాగా మోసాలు చేస్తున్నారు. రైతులు చూస్తుండగానే వారి కల్లు కప్పి చేతిలో రిమోట్ పట్టుకొని యాభై కిలోల బస్తాను 40 కిలోలే చూపిస్తూ మోసం చేస్తున్నారు. అంతే ఈ లెక్కన చూస్తే ఒక రైతు క్వింటాకు 20 కిలోలు తెలియకుండానే మోసపోతున్నారు. మార్కెట్లో క్వింటా పత్తికి రూపాయలు రూ. 7500 నుంచి రూ. 8 వేల వరకు ధర పలుకుతుంటే చిల్లర కాంటా వ్యాపారస్తులు మాత్రం రూ. 6500వేలు ధర పెడుతున్నారు. పత్తి నాణ్యత లేదని, గింజా నాణ్యత లేదని తేమ పేరుతో రైతులను మోసం చేస్తున్నారు. చిల్లర వ్యాపారస్తులు తమ వెంట తీసుకొస్తున్న కూలీలతో కుమ్మక్కై రైతులకు మాయమాటలు చెప్పి పత్తిని విక్రయించే విధంగా చూస్తున్నారు. ఇటీవల కాలంలో కాటారం డివిజన్లు ప్రాంతం నుంచి కొంత మంది దళారులు సబ్ డివిజన్లో తిష్ట వేసి ఉదయం లేవగానే గ్రామాల్లో తిరిగి పత్తిని కొనుగోలు చేసి ఇది వరంగల్ ఎనుమాముల మార్కెట్లోనే విక్రయిస్తూ అధిక ధర పొందుతున్నారు. ఇలా రోజుకు వందల క్వింటాళ్లు కొనుగోలు చేస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. తతంగమంతా తెలిసినప్పటికీ మార్కెట్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కాటారం మండలంలో పాటు చుట్టుపక్కల మండలాల్లోని గ్రామాల్లో ప్రతి రోజు చిల్లర కొనుగోలు దారులు దర్శనమిస్తూనే ఉంటారు. అంతేకాకుండా స్థానిక కాటారం మార్కెట్లో ఆర్తి వ్యాపారులు దర్జాగా పత్తి కొనుగోలు చేస్తూ చలామణి అవుతున్న కొంత మంది సైతం గ్రామాలు తిరుగుతూ చిల్లర కాంటాలతో పత్తి కొనుగోలు చేపడుతున్నారు. ఒకపక్క అధిక పెట్టుబడులు పెట్టి గింజలు రాక పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదో అనే బెంగతో ఉన్న రైతులను ఇలా చిల్లర వ్యాపారులు మోసం చేస్తూ వారి రక్తాన్ని పీల్చుకుతింటున్నారని చెప్పవచ్చు. పత్తి పంట చేతికి వచ్చినప్పటికి మార్కెట్లో సిసిఐ కొనుగోళ్లు ప్రారంభించకపోవడం వలన రైతులు తాత్కళిక అవసరాల కోసం పత్తిని దళారులకు తగలబెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా మార్కెట్ శాఖ అధికా రులు స్పందించి సిబ్బందిని గ్రామాలలో ప్రత్యేక నిఘా వేసి చిల్లర కొనుగోలు అరికట్టాలని కోరుతున్నారు.

## ఏఎంసి డైరెక్టర్‌కు చిరు సన్మానం



**మల్లాపూర్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):**
రాపుల్స్ యూత్ ఆధ్వర్యంలో కొత్త ధాం రాజ్ పల్లి గ్రామానికి చెందిన ఏఎంసి డైరెక్టర్ బద్దం రాధ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యదర్శి రమేష్ లకు ఘనంగా సన్మానించి చిరు సత్కారం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో రాపుల్స్ యూత్ అధ్యక్షులు సింగు నరేందర్, ఉపాధ్యక్షులు మామిడాల శ్రీనివాస్, యూత్ సభ్యులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, రాకేష్, మహేష్, ప్రశాంత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డం నవీన్, నిగ రవి, సుధాకర్, మధు, సంతోష్ , అశోక్, సాయి, మంచి నీళ్ళ బావి వాడకట్టు సభ్యులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరికి గాయాలు

**చౌటుప్పల్,అక్టోబరు 27(నినాదంన్యూస్):**



గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తికి గాయలైన సంఘటన మండల పరిధిలోని ధర్మోజిగూడెం స్టేజి వద్ద చోటు చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. 30-35 సంవత్సరాల మధ్య వయసు గల గుర్తు తెలియని వ్యక్తి రాత్రి సమయంలో చౌటుప్పల్ మండలంలోని ధర్మోజిగూడెం స్టేజ్ సమీపంలో జాతీయ రహదారిపై వెలుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడం వల్ల తలకు ,శరీర భాగాలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్ ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బక్క పల్చగా ఉండి చింపిరి జుట్టుతో మాసిన బట్టలు తోడుకొని, మతిస్థిమితం సరిగా లేనట్టుగా ఉన్నాడు. ఎవరైనా గుర్తించినచో చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ నందు తెలుపాలని సీఐ కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి...

**మంథని అక్టోబర్ 27 (నినాదం న్యూస్)**
మంథని మండలం గోపాల్పూర్ గ్రామంలో పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం అల్లి రాములు, గొల్ల సురేష్ , జక్కుల లింగయ్య, సుంకరి సతీష్ ,కొప్పుల సాగర్ ,అల్లిలక్ష్మణ్ 3 పత్తాలు ఆట డబ్బులు పెట్టి ఆడుతుండగా పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను చూసి నలుగురు వ్యక్తులు జక్కుల లింగయ్య, సుంకరి సతీష్ , కొప్పుల సాగర్, కొప్పుల భూమయ్య లు పారిపోగా, దొరికిన వారి వద్ద నుండి 1800/-రూపాయలు,మూడు సెల్ ఫోన్లు ,సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఎవరైనా పేకాట ఆడిన గంజాయి సేవించిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్ఐ. బి.ప్రవీణ్ కుమార్**





**కోదాడ (మునగాల), అక్టోబర్ 27 (నినాదం న్యూస్):**
ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆదివారం జాతీయ రహదారి 65పై మండల పరిధిలోని బరాఖత్ గూడెం అవస గ్రామమైన శ్రీనివాస్ నగర్ కాలనీ వద్ద ఆటోలను తనిఖీ నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరిస్తున్న తొమ్మిది ఆటోలపై కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు గురికావద్దని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. నలుగురు ఎక్కవలసిన ఆటోలో 16 మంది కూలీలు ప్రయాణిస్తుండడంతో కూలీ లకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. గతంలో ఆటోలలో పరిమితికి మించి ప్రయాణిస్తున్న కూలీలకు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వారికి వివరించారు. వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది శివ, ఖాజా పాల్గొన్నారు.

# పల్లె సీమల్లో సద్దుమణిగిన రాజకీయ వేడి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఉద్దేశంతో జీవో 13ను విడుదల చేశారు. బీసీల సామాజిక రాజకీయ ఆర్థిక సర్వే నిమిత్తం ఈ జీవోను ప్రభుత్వము విడుదల చేసింది. దీంతో పల్లెల్లో నెలకొన్న ఎన్నికల హడావుడి ఒక్కసారిగా చల్లబడింది. సర్వే పూర్తి కావటానికి రెండు నెలలు పైబలుకు పట్టే అవకాశం ఉంది. డిసెంబర్ నాటికి కూడా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే పరిస్థితి కనిపించడం లేదు. డిసెంబర్ నాటికి కుల గణన పూర్తి చేసి వచ్చే జనవరిలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే పల్లెల్లో ఎన్నికల హడావుడి తగ్గింది. రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించగా బీసీలు మాత్రం కులగనన చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహం చాలని పట్టుబట్టడంతో సమస్య మొదటికి వచ్చింది. బీసీలు గత కొంతకాలంగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకోక తప్పలేదు. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 486 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఇందులో పెరిగిన గ్రామ పంచాయితీలు కూడా ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వము కొత్తగా కొన్ని గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసింది. నల్గొండ జిల్లాలో 31 మండలాల్లో 856 గ్రామపంచాయితీలు ఉన్నాయి. యాద్రాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లో 426 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఓటర్ల జాబితాలను కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. గ్రామ పంచాయితీల పదవీ కాలము ఈ ఏడాది జనవరి 31న ముగిసింది. ఫిబ్రవరి 2న ప్రత్యేక అధికారులు బాధ్యతలను చేపట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీలు 9 మాసాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. గ్రామాలన్నీ సమస్యలతో సతమతమవుతు న్నాయి. నిధుల కొరతతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. గ్రామాల్లో పనులు చేపట్టలేక పంచాయతీ కార్యదర్శులు సెలవులు పెట్టుకుని వెళ్తున్నారు. నిధుల కొరత అభివృద్ధికి ఆటంకంగా మారింది. మరో మూడు మాసాలు ప్రత్యేక అధికారుల పాలనలోని గ్రామ పంచాయతీలు కొనసాగే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. డిసెంబర్ నెలాఖరు నాటికి బిసి కులగనన సర్వే పూర్తిచేసి ఆ తర్వాత రిజర్వేషన్లను ప్రకటించి ప్రభుత్వము గ్రామ పంచాయతీల ఎన్నికలను నిర్వహించే దుకు సిద్ధమవుతోంది.

బీసీలతో వ్యతిరేకత తెచ్చుకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో నష్టపోతా మని ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వము కుల గణనకు సిగ్నల్ ఇచ్చింది. లేకపోతే కాంగ్రెస్ పార్టీ స్థానికసంస్థల ఎన్నికల్లో దెబ్బతినే అవకాశం ఉంది. ఈ లోపు ఆరు గ్యారెంటీలనుకూడా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల కు వెళ్లాలని ఆలోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలు శాసనసభ, పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపుకు అహర్నిశలు శ్రమించారు. కనీసం స్థానికసంస్థల్లోనైనా తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలంటే కుల గణన జరిపించాల్సిందేనని పట్టుబట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విజయంసాధించారు. ఎన్నికల్లో రిజర్వేషన్ల ప్రకారం పోటీ చేసి గెలుపొంది బీసీలశక్తి ఏమిటో నిరూపించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. వచ్చే జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ వరుస ఎన్నికలు నిర్వహించే దుకు ప్రభుత్వము కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయి లో అమలు జరగడం లేదు. ప్రజల నుండి కొంత వ్యతిరేకత వస్తుంది. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందరికీ వర్తించటం లేదు. అర్హులకు కూడా అందని పరిస్థితి నెలకొంది. ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ నేటికీ ప్రారంభించ లేదు. గ్రామాల్లో ప్రజలు ఇళ్లకోసం ఎదురు చూస్తున్నారు. పరిస్థితులను గమనిస్తున్న ప్రభుత్వం పథకాలను అమలు చేసి ప్రజల్లోకి వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుకునేందుకు చర్యలు తీసుకుంటుంది. గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో ప్రయత్నిస్తుంది. గ్రామ పంచాయితీల ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ఓటర్ల జాబితాలను కూడా జరిగింది. రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంది. ప్రభుత్వం తీసుకున్న బీసీ కుల గణన నిర్ణయంతో ఎన్నికలకు మరింత సమయం పట్టనుంది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా పొలిటికల్ హిట్ చల్లబడింది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా పొలిటికల్ హిట్ చల్లబడింది. కొంత కాలంగా ఎక్కడ చూసిన గ్రామ పంచాయితీ ఎన్నికల రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పక్షాల నాయ కులు చర్చించుకు న్నారు. నలుగురు చేరినచోట ఎన్నికలపై చర్చజరిగింది. బీసీ కులగననకు ప్రభుత్వము జీవో జారీ చేయడంతో ఒక్కసారిగా పల్లె సీమల్లో రాజకీయ వేడి సద్దుమణిగింది.

## అటవీ పొదలలో జోరుగా పేకాట

### లక్షలు చేతులు మారుతున్న తీరు - పోలీస్ శాఖ దృష్టి సారించాలి





**పినపాక, అక్టోబర్ 27, నినాదం న్యూస్ ప్రతినిధి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఉప్పాక, పెంటన్నగూడెం, బొమ్మరాజుపల్లి గ్రామ సమీపంలో గల ఎర్రగుంట చెరువు అటవి సరిహద్దుల్లో ఉన్న పొదలలో మొదలుకొని పెంటన్నగూడెం బొమ్మరాజుపల్లి సరిహద్దుల్లో, మణుగూరు పినపాక మండలాల సరిహద్దు ల్లో ఉన్న బూడిద చెరువు ప్రక్కన ఉన్న స్మశాన వాటిక సరిహద్దుల్లో ఉన్న అటవి పొదలలో ప్లేన్ కార్డ్స్ మినరల్ వాటర్ బాటిల్స్ బిర్యానీ ప్యాకెట్స్‌తో పాటు ఆర్ఎస్ కోటర్‌లు నినాదం కెమెరాకు చిక్కిన దృశ్యాలు. నారాయణ పురం సీతంపేట ఉప్పాక బయ్యారం క్రాస్ రోడ్డు గ్రామాలకు చెందిన కొంతమంది వ్యక్తులు గ్రూప్‌గా ఏర్పడి అటవి పొదలలో జోరుగా పేకాట ఆడుతూ లక్షలు చేతులు మారుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

పేకాట వ్యసనానికి బానిసలై లక్షలు చేతులు మారడంతో ఆస్తులు అమ్ముకొని బ్రతుకులు చిన్న భిన్నంగా మారి బీటీపీఎస్‌లో లేబర్ పనికి కూడా కొన్ని కుటుంబాలు వెళు తున్నారు. పేకాటతోపాటు బెట్టింగ్, గంజాయికి బానిస అయ్యే యువతపై పోలీసులు దృష్టి సారించి నివారణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ప్రతిభా రావు ఆధ్వర్యంలో భారత భారతి సమావేశం

**అల్వాల్, అక్టోబర్ 17 (నినాదం న్యూస్)**
భాగ్యనగరి హైదరాబాద్ లోని అల్వాల్ లోని పంచశీల కాలనీలో నీ కమ్యూనిటీ హాల్లో ఆంజనేయులు గౌడ్, శ్రీమతి ప్రతిభా రావు ఆధ్వర్యంలో సమావేశంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా భారత భారతి నేషనల్ ప్రెసిడెంట్ వినయ్ పత్రాలె , శ్రీమతి సాధన రావు పాల్గొన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గుజరాత్ నుండి పశ్చిమ బెంగాల్ వరకు ఉన్న విభిన్న వర్గాల ప్రజలను భాషాభిప్రాయం లేకుండా జాతీయ సమగ్రత కొరకు ఏకతాటిపై నిలపడమే ముఖ్య ఉద్దేశమని వినయ్ కుమార్ తెలిపారు. అప్పుడే భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తుందని



అన్నారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల విభిన్నమైన భాషలు, సంస్కృతి, కలిగిన



భాగ్యనగర్ వాసులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. భరతనాట్యం, కూచిపూడి నాట్యాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి మీనాక్షి ,కనక్ కుమార్, రాధాకృష్ణ నాయర్, కమల్ కిషోర్ అగర్వాల్, రాజేష్ గాద్రే, శంకర్, దేవకీ తారాజ్ మొదలగు వారు పాల్గొన్నారు.

### ప్రయివేట్ పాఠశాలలు,విద్య సంస్థల తరుపున

# ప్రశ్నించే గొంతునవుతా

**పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాను**

**నేను ఏ పార్టీ వ్యక్తి ని కాదు, మీరు నన్ను ఆశీర్వదించండి**

**పట్టభద్రుల ఉమ్మడి జిల్లాల ఎంఎల్ సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**




**కరీంనగర్, అక్టోబర్ 27(నినాదం న్యూస్)** తనను ఆశీర్వదిస్తే ప్రయివేట్ పాఠశాలలు,విద్య సంస్థల తరుపున ప్రశ్నించే గొంతునవుతానని పట్టభద్రుల ఉమ్మడి జిల్లాల ఎంఎల్ సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. ఆదివారం నాడు ఎస్ టి యు భవన్, గాంధీ పార్క్ రోడ్, ఆదిలాబాద్ పట్టణ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుల, కరస్పాండెంట్స్‌తో గ్రాడ్యుయేటెడ్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఓటర్ రిజిస్ట్రేషన్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలు,విద్య సంస్థ తరుపున ప్రశ్నస్తా, అని ఒక గొప్ప నమ్మకంతో నన్ను ట్రస్మా సంఘం ఏకగ్రీవంగా బలపరిచిందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గా మీ ముందుకు వస్తున్న నేను ఏ పార్టీ వ్యక్తి కాదు, మీరు నన్ను ఆశీర్వదించండి పట్టభద్రులంతా నవంబర్ ఆరవ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. 22 సంవత్సరాలుగా ట్రస్మా ఫౌండర్ సభ్యుడిగా అధ్యక్షుడిగా పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు ఆయన తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం 2000 రూపాయలు అప్పుడున్న కేసీఆర్ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 2,25,100 మంది ప్రైవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ఒక రైతు చనిపోతే 5 లక్షల భీమా ప్రభుత్వం ఇస్తుంది, ఒక కార్మికుడు ప్రమాదంలో మరణించిన 7 లక్షల ప్రమాద భీమా ఇస్తుంది, కానీ ఒక మంచి సమాజానికి బాటలు వేసే మన ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు రూ.10 లక్షల బీమా కోసం, 10 లక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు ఎందుకు చేయకూడదని ఆయన డిమాండ్ చేస్తా అని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గళంగా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు.

నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచి పోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో రంగినేని పవన్ రావు ట్రాస్మా జిల్లా అధ్యక్షులు వి ఆదినాథ్ సెక్రటరీ, దేవేంద్ర పరస్కర్ ట్రెజరర్ , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డికొత్త సతీష్ రెడ్డి ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చేర్మెన్, ప్రభాకర్ రెడ్డి, అంజిత్ రావు, చిలుకూరి నారాయణ రెడ్డి, రమణ, వేద, అరె నవీన్, అమీర్, శారదా, డి. భాసంత్, ట్రస్మా మెంబర్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

- రౌడీషీటర్లపై నిఘా పెంచాలి
- మల్లాపూర్ పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ చేసిన డీఎస్పీ ఉమా మహేశ్వర్ రావు



**మల్లాపూర్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా మల్లాపూర్ మండల పోలీస్ స్టేషన్‌లోని ఎస్‌హెచ్ఓ కార్యాలయాన్ని, రికార్డులు, రిసెప్షన్ రూంను డీఎస్పీ ఉమామహేశ్వర్ రావు ఆదివారం తనిఖీ చేశారు. కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా చట్టపరమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఎస్ఐ కిరణ్ కుమార్ కు సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టి వారి కదలికలను ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల ప్రజలకు గంజాయి, సైబర్ నేరాలు, గుడుంబా, గుట్కా అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో దొంగతనాలకు పాల్పడిన వారిని సులువుగా పట్టుకోవడానికి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ అధ్యక్షునిగా బెజ్జంకి బాబు



**హుస్నాబాద్/భీమదేవరపల్లి అక్టోబర్ 27 (నినాదం న్యూస్)** ఆదివారం హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రంలోని శాతవాహన జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ అంబేద్కర్ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. హుస్నాబాద్ మండల అధ్యక్షునిగా బెజ్జంకి బాబు ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకుడు చెప్యాల ప్రకాష్ తెలిపారు. మండలంలోని అంబేద్కర్ సంఘాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శులు తొందూరి ఎల్లన్న,కండే సుధాకర్ హాజరై సిద్దిపేట జిల్లా కన్వీనర్ జేరిపోతుల అంజన్న ఆధ్వర్యంలో కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. హుస్నాబాద్ మండల అధ్యక్షునిగా బెజ్జంకి బాబు, గ్రామం ఉమ్మాపూర్, కో కన్వీనర్స్ గా కోడముంజ స్వామి గాంధీనగర్,చుక్క రవీందర్ పొట్లపల్లి,కమిటీ సభ్యులుగా మెరుగు వెంకటయ్య మహమ్మదాపూర్, తాడూరి లక్ష్మణ్ పందిళ్ళ నూతన కమిటీని ప్రకటించడం జరిగింది.

## గోదావరి నదిలో పడి వ్యక్తి మృతి

**మల్లాపూర్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):**



గోదావరి నదిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వెంకటేష్ మేస్త్రి పనిచేస్తూ మొగిలిపేట గ్రామంలో నివసిస్తున్నాడు. ఆదివారం గోదావరి నదికి స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## నీటి సంపులో పడి చిన్నారి మృతి

**భీమదేవరపల్లి అక్టోబర్ 27 (నినాదం న్యూస్)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నగిరి గ్రామంలో ఆదివారం వి షా ద ం చోటుచేసుకుంది. గడిపె సంపత్, స్వర్ణల కూతురు అస్మిక (4) అనే చిన్నారి నీటి సంపులో పడి మృతి చెందింది. సంపత్, స్వర్ణలకు ముగ్గురు పిల్లలు కాగా అస్మిక చిన్న కూతురు.తల్లిదండ్రులు కూలీ ఉదయం పనికి వెళ్లగా ఇంటివద్ద ఆడుకుంటూ వెళ్లి నీళ్లలో పడింది. స్థానికులు గమ నించి 108 కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ వచ్చేలోపే చనిపోయింది. మృతి చెందిన బాలిక తండ్రి సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వంగర ఎస్సై దివ్య తెలిపారు.

## పట్టపగలు వీధి దీపాల వెలుగులు

**భీమదేవరపల్లి అక్టోబర్ 27(నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలో పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది అధికారుల అలసత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది. గ్రామంలో పట్టపగలు వీధి దీపాలు వెలగడంతో గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు.వీధి దీపాలు నిరంతరంగా వెలుగుతున్న, విద్యుత్ ను ఆదా చేయవలసిన అధికారులు, పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విశ్వనాథ కాలనీలో నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొని ఉంది.



## పోయిన పాస్ పోర్ట్ దొరికితే ఇవ్వండి

**మల్లాపూర్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామానికి చెందిన చిట్యాల నవీన్ 36 సం, ఆగస్టు 20 రోజున మెట్ పల్లి నుండి స్వగ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయింది అందులో పాస్ పోర్ట్ (నం: 6479825) ఇతర విలువైన పత్రాలు ఉన్నాయని ఎవరికైనా దొరికినచో 9640834353 నంబర్ కి తెలుపగలరని కోరారు. దొరికిన పాస్ పోర్ట్ ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును అని తెలిపారు.

# జాతీయ కరాటే పోటీలకు ముల్కనూర్ విద్యార్థుల ఎంపిక



**భీమదేవరపల్లి అక్టోబర్ 27(నినాదం న్యూస్):** రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్ ఫు పోటీలలో ముల్కనూర్ కి చెందిన గురు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. ఆదివారం కాజీపేట్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు పోటీల్లో రెండు బంగారు పతకాలు, మూడు సిల్వర్, ఒకటి రజత పతకం సాధించారు. సాయి క్రిష్, క్రిష్టి బంగారు పతకాన్ని సాధించగా, వివేక్, శ్రీహస్, హారిక సిల్వర్ పతకాన్ని గెలుచుకున్నారు.నవ్యలత రజత పతకాన్ని కైవసం చేసుకుంది.రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు డిసెంబర్ 15 న హైదరాబాద్ యూసఫ్ గూడ లో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీల్లో పాల్గొంటారని కోచ్ శివ తెలిపారు.

# సౌత్ ఇండియా వైస్ చైర్మన్‌గా తిరుమల్ రావు



**సుల్తానాబాద్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):** డాక్టర్ జూపల్లి తిరుమల రావు కి సౌత్ ఇండియా వైస్ చైర్మన్ గా నియామక పత్రాలు డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ లయన్ హనుమ గౌడ్, స్టేట్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి , శమంత రెడ్డి, డిస్టిక్ డైరెక్టర్ సుమంత్ రెడ్డి, ఆర్మూ ర్ కాన్స్టిట్యూషన్ చైర్మన్ నరేష్ గౌడ్ అందజేశారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**మంథని అక్టోబర్ 27 (నినాదం న్యూస్) :** మంథని మండలం గోపాల్పూర్ గ్రామంలో పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. పోలీసుల కథనం ప్రకారం అల్లి రాములు, గొల్ల సురేష్ , జక్కుల లింగయ్య, సుంకరి సతీష్ ,కొప్పుల సాగర్ ,అల్లిలక్ష్మణ్ 3 పత్తాలు ఆట డబ్బులు పెట్టి ఆడుతుండగా పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను చూసి నలుగురు వ్యక్తులు జక్కుల లింగయ్య, సుంకరి సతీష్ , కొప్పుల సాగర్, కొప్పుల భూమయ్య లు పారిపోగా, దొరికిన వారి వద్ద నుండి 1800/-రూపాయలు,మూడు సెల్ ఫోన్లు ,సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ రమేష్ తెలిపారు. ఎవరైనా పేకాట ఆడిన గంజాయి సేవించిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలను క్రమబద్ధీకరించాలి

- **ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**



**ఆసిఫాబాద్ అక్టోబర్ 27(నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు 2020 నుండి పలు దఫాలుగా ఎం.ఎల్.హెచ్.పి.లు రిక్రూట్మెంట్ అవటం జరిగిందని,వీరందరినీ ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏ ఐ టి యు సీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున అసిఫాబాద్ జిల్లా కేంద్రం లో ఏ ఐ టి యు సీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ గారి అధ్యక్షత మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ యూనియన్ సమావేశం నిర్వహించినారు, ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఎం ఎల్ హెచ్ పి లతో పాటు ఎం.బి.బి.ఎస్. డాక్టర్లు, ఆయుర్వేద, బీఎస్సీ నర్సింగ్ డిగ్రీ పట్టాలు పొందిన వారిని కూడా చేర్చుకోవడం జరిగిందని, వీరి చదువులలో తేడాలు ఉన్నప్పటికిని అందరూ చేసే పని ఒకటే. కానీ బిఎస్సి నర్సింగ్ డిగ్రీ చేసిన ఎం.ఎల్.హెచ్.పి.లకు రూ.29వేలుగా తక్కువ వేతనం ఇస్తున్నారని,ఎలాంటి షరతులు 45000/-ఇవ్వాలని అన్నారు,మిగిలిన రాష్ట్రాల్లోని ఎం.ఎల్.హెచ్.పి.లా మాదిరిగానే వీరికి కూడా నెలకు 41000 జీతాన్ని చెల్లించాలనిడిమాండ్ చేశారు . అదేవిధంగా ఫీల్డ్ లెవల్ లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు .ఇతర రాష్ట్రాలలో మాదిరిగానే వీరిని ఎం..ఎల్.హెచ్.పి.లూగా కాకుండా,సీ హెచ్ ఓ లుగా పరిగణించాలి.

క్యాడర్ ఫిక్సేషన్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.

ప్రతి ఒక్కరికి 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్సు సంస్థ ద్వారా చెల్లించాలి.

ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించాలి.

పల్లె దావఖానలలో పనులకు కాకుండా పిహెచ్ సీ లలో డ్యూటీలు కూడా వీరికి వేస్తున్నారు.వెంటనే వాటిని ఆపివేయాలి. పి.ఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి.

ప్రతిపాదిత పల్లె దావఖాన సబ్ సెంటర్ నందు వీలైనంత త్వరగా పక్కా భవనాలను నిర్మించాలి.

పల్లె దావఖానా బిల్డింగ్ కు సంబంధించిన రెంట్ మరియు కరెంటు బిల్లును ఎన్హెచ్ఎం సంస్థ నుండే చెల్లించాలి. ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్న మాదిరి మన రాష్ట్రంలో కూడా పి. బి. ఐ లను అమలు చేయాలి.

మహిళలందరికీ వేతనంతో కూడిన ఆరు నెలల మెటర్నిటి సెలవు లు ఇవ్వాలి.

ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

పని భారాన్ని తగ్గించి, పై అధికారుల వేధింపులను మానుకోవాలి.

అందరికీ వెంటనే ట్యాబ్లను మంజూరు చేయాలి.

దావఖానాలలో విద్యుత్, తాగునీరు, మరియు నీటి సదుపాయాలను వెంటనే ఏర్పాటు చేయాలి.మరుగుదొడ్లు వెంటనే ఏర్పాటు చేయాలి.

పల్లె దావఖానాకు సంబంధించిన స్టేషనరీ బిల్లో పాటు ఇతర కార్యక్రమాలకు అయ్యే ఖర్చులను ఎన్హెచ్ఎం నుండి విడుదల చేయాలి.

ఈ సమావేశంలో మాట్లాడుతూఏ ఐ టి యు సీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్,ఎం ఎల్ హెచ్ పి లు గణేష్, రాందాస్, ప్రశాంత్, సారిక,కీర్తన,తిరుమల,సుచరిత,ప్రశాంత్, విజయ సాగర్ పాల్గొన్నారు.

# ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించాలి



**మంథని అక్టోబర్ 27 (నినాదం న్యూస్):** రాష్ట్ర ఉద్యమకారులను రాష్ట్ర సాధకులుగా ప్రభుత్వం వెంటనే గుర్తించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ముత్తారం ప్రెస్ క్లబ్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి, గుర్తింపు కార్డులు ఇవ్వాని ఇచ్చిన హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని, సాంస్కృతిక సారధిలో వెయ్యి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో 10శాతం ఉద్యమకారులకు కేటాయించాలని, అమరవీరుల కుటుంబాలన్నింటిని ఆదుకోవాలని, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనన్నారు. కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో మహిళా మండల అధ్యక్షురాలు ఇందారపు లక్ష్మి, మండల కార్యదర్శి అల్లం తిరుపతి, ఉపాధ్యక్షుడు నరేష్, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, ఉద్యమకారులు అమ్ము శ్రీనివాస్, కొమురవెల్లి, నేరెళ్ల కుమార్, తూటి లక్ష్మణ్, బ ల మల్లు తదితరులున్నారు.

# ప్రణవ్ బాబును విమర్శించే నైతిక స్థాయి మీకులేదు

- **బీఆర్ఎస్ నేతల బాగోతాలు అందరికీ తెలుసు**
- **త్వరలో మీ చిట్టాలు బయటికి తీస్తాం**
- **కౌశిక్ రెడ్డి ఇకనైనా హుజురాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టు**
- **ఎన్నికల్లో ఇచ్చిన 1000కోట్ల హామీ ఏమైంది**
- **అవినీతి, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ**
- **బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ కాంగ్రెస్ శ్రేణులు**




**జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ ను విమర్శించే నైతికత,స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఆదివారం రోజున పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా మాట్లాడుతూ రాజకీయపబ్బం గడుపుకుంటున్నాడని,శనివారం రోజున బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన మాటల్లో నిజం లేదని ఇంకోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే వారు చేసిన అరాచకాలు,భాగోతాలు బయటకు తీస్తామని,హుజురాబాద్ మాజీ మార్కెట్ చైర్మన్ కొండాల్ రెడ్డి మార్కెట్ పదవిని అడ్డుపెట్టుకొని ఏ మేం చేశాడో ప్రజలందరికీ తెలుసునని త్వరలోనే అవన్నీ బయటికి వస్తాయని హెచ్చరించారు.హుజురాబాద్ నుండి ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే హుజురాబాద్ అభివృద్ధిని గాలికి వదిలేసి హైదరాబాద్ లోని కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావులకు సంచులు మోస్తూ పనిచేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంకోసారి ప్రణవ్ బాబు పై అవాకులు చవాకులు పేలితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్,సొల్లు బాబు,నేరెళ్ళ మహేందర్ గౌడ్,కొలిపాక శంకర్,సందమల్ల బాబు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,తునికి రవి,గంటా కిరణ్ రెడ్డి,కె ఆర్ భిక్షపతి,యండి చాంద్ పాషా,పుల్ల రాధ,బుర్ర రేణుక,యండి రియాజ్,సొల్లు సునిత,షిలగాని లక్ష్మి,సునిత,రిబ్కా,సిగ లత పాల్గొన్నారు.

# పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

- దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుంది
- సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



**జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం న్యూస్) :** పేదప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, అన్యాయాలు అక్రమాలపై, దోపిడీకి, పీడనకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో ప్రజాసంఘాల సమన్వయ కమిటీ సమావేశం చెల్పూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వాసుదేవరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన దేశవ్యాప్తంగా నికరంగా పోరాడుతున్నది ఎర్రజెండానే అన్నారు. కార్మికులు కర్షకులు వృత్తిదారులు విద్యార్థి యువజనలు మహిళలు మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం వివిధ రూపాల్లో ఆందోళనలో పోరాటాలు చేస్తున్నామన్నారు. ప్రజా పోరాటాల ముందు నిర్బంధ చట్టాలు నడవవన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో నేషనల్ మానిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసిందన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి పాలనలో మహిళలపై పిల్లలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు హింస కొనసాగుతూనే ఉందన్నారు. డేటా రెండు లక్షల కోట్ల ఉద్యోగాలు కల్పిస్తా మన్నారు మోడీ ప్రభుత్వ హామీ నీటి మూటలే అయిందన్నారు. మత రాజకీయాలను ప్రోత్సహి స్తూ పబ్బం గ డుపుక్కుంటుందన్నారు. మతోన్మాదం దేశ ప్రగతికి విగాథం కలిగిస్తుం దన్నారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి తీవ్ర విగాథం కలిగిస్తాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలలు అయిపోయినప్పటికీ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. ఒక్క ఫ్రీ బస్సు మీనాయిస్తే ఏ ఒక్క పథకం కూడా పూర్తిగా అమలు కాలేదు అన్నారు. రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించా లని వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, సిఐటియు జిల్లా సహాయ కార్య దర్శి కొప్పుల శంకర్, నాయకులు తిప్పర బోయిన శ్రీకాంత్, సంతోష్, కొత్తూరిమల్లయ్య, రాజేందర్, ఆరెల్లి ఓదెల్, గదసిరి సంపత్, మల్లేష్, విక్రమ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రమాదేవి ఇంటిపై దాడి చేసిన దుండగులపై కేసు నమోదు చేయాలి



**కరీంనగర్, అక్టోబర్ 27(నినాదం న్యూస్) :** కరీంనగర్ నగరం వావిలాలపల్లి 40వ డివిజన్లో రమాదేవి ఇంటిని సందర్శించిన పౌర హక్కుల నేతలు. రమాదేవి ఇంటిపై ఆగస్టు 9న కుటుంబం పై దాడి చేసి హతమార్చే ప్రయత్నం చేసిన ఒంటెల సుమా, ఒంటెల సత్యనారాయణ రెడ్డి మహిళలు, పోలీసులు వారి అనుచరులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనికోరారు. రమాదేవి ఇంటిపై దాడి హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్గొన్న వారందరిపై వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి మాట్లాడుతూ,రమాదేవి ఇంటిపై ఆగస్టు 9న దాడి చేసి కుటుంబాన్ని హతమార్చే ప్రయత్నం చేసిన ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు పోలీసులు వారి అనుచరులపై వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని కోరడం జరిగింది. ఈ దాడికి ప్రధాన కారణం గతంలో ఒంటెల సుమ ఒంటెల సత్యనారాయణ రెడ్డి వారి అనుచరులు నిబంధనలకు వ్యతిరేకంగా పేలుడు పదార్థాలను వినియోగించి రమాదేవి ఇంటి దగ్గర పేలుళ్లు జరపడం జరిగింది. ఆ పేలుళ్లపై పూర్తి సమాచారాన్ని పోలీసులకు ఇచ్చారని సాక్షాన్ని ఇచ్చారని ఫిర్యాదులు చేశారని ఆ ఫిర్యాదులు వెనక్కి తీసుకోవాలని లేకుంటే మిమ్మల్ని మీ కుటుంబాన్ని హతమారుస్తామని అనేకసార్లు బెదిరించారు.లంజా కొడకా బయటికి రా చంపుతా,అంటూ బహిరంగంగా హెచ్చరిక చేసిన ఒంటెల సత్యనారాయణ రెడ్డి వారి భార్య సుమ, మహిళలు పోలీసులు వారి అనుచరులు అందరిపై చట్టం రీత్యా వెంటనే చర్య తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ మాట్లాడుతూ, రమాదేవి కుటుంబానికి ప్రాణహాని ఉందని గత రెండు సంవత్సరాలుగా జిల్లా పోలీసులు జిల్లా కలెక్టర్లు కు, గవర్నర్ కు పిర్యాదు చేసిన నేటికీ వారికి రక్షణ కల్పించకపోగా వారి ఇంటి పై హతమార్చే ప్రయత్నం చేశారని ఆ ప్రయత్నంలో భాగంగా పాల్గొన్న వారందరిపై వెంటనే ఎఫైర్ నమోదు చేయమని అదే రోజు ఆగస్టు 9న ఏసిపి కి లికీతాపూర్వకంగా ఫిర్యాదు చేయగా మరుసటి ఉదయం ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆధారాలను సేకరించి ఎఫైర్ నమోదు చేయక పోవడంతో 12 ఆగస్టు 2024 సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో వెంటనే బాధ్యులను అరెస్ట్ చేయాలని ఆదేశించిన నేటికీ ఎఫైర్ నమోదు చేయలేదు. ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఇది ప్రజాస్వామ్య దేశంలో హెయమైనా చర్య అని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ ఈ సంఘటనను ఖండించారు. ఇంటిని ఆక్రమించుకోనె భాగంగా వారి ఇంటి హద్దులను చెరిపివేసి అక్రమ నిర్మాణాలు చేసి దౌర్జన్యాలు చేశారని ఆటన్నింటిపై ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేసిన నెటికి ఎలాంటి చర్య తీసుకుపోవడం ఏమిటని ప్రశ్నించారు. రమాదేవి ఇంటికి పై దాడి చేసి ఇంట్లో వస్తువులను ధ్వంసం చేసి విలువైన వస్తువులను ఎత్తుకెళ్లి కుటుంబ సభ్యులను గాయపరిచి విలువైన పత్రాలతో పాటు వస్తువులను తీసుకెళ్లి ఇంటి ఆవరణంలో ఉన్న చెట్లను కొట్టివేస్తూ చెల్లాచెదురుగా చేశారు.ఇంటిని సందర్శించిన వారిలో పౌర హక్కుల రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్,రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణహిత నదిలో రెండు మృతదేహాలు లభ్యం

**సిర్పూర్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలంలోని ప్రాణహిత నదిలో శనివారం ఈతకు వెళ్లి ముగ్గురు యువకులు గల్లంతుకాగా ఆదివారం రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి.బెజ్జూరు మండలం గోల్కొండ గ్రామానికి చెందిన జహీర్ హుస్సేన్ (24), ఇర్షాద్ (20) మృతదేహాలు లభ్యం కాగా మరో వ్యక్తి మోసిద్ మృతదేహం కోసం పోలీసుల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం సంఘటన స్థలాన్ని కాగజ్నగర్ డిఎస్పి రామానుజం, కౌటాల సిఐ ఎం.రమేష్ సందర్శించి, గాలింపు చర్యలను






పరిశీలించారు. సంఘటన స్థలాన్ని ఎమ్మెల్సీ దండే విటల్ సందర్శించారు.

## జిల్లా ఈ - పంచాయితీ నూతన కార్యవర్గం ఎన్నిక

**వెల్గటూర్,అక్టోబర్27(నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా ఈ పంచాయితీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.జగిత్యాల జిల్లా ఈ పంచాయతీ అసోసియేషన్ అధ్యక్షులుగా పల్లికొండ సంతోష్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా డి.రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా ఎన్.వెంకట రమణ,ఎస్.మౌనిక, కోశాది కారిగా ఎమ్. అరుణ్ కుమార్ ,సంయుక్త కార్యదర్శుల గా టి.నితీష్,ఎల్.మధు, బి.సంతోష్,కార్యవర్గ సభ్యులుగా రాంప్రసాద్,శివలాలు,వేణు,రాజు లను ఎన్నుకున్నారు.అధ్యక్షులు పల్లికొండ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని అన్నారు.

## జన్వాడ ఫామ్ హౌస్‌లో రేవు పార్టీ, భగ్నం చేసిన పోలీసులు

- పట్టుబడ్డ 21 పురుషులు,14 మహిళలు
- రక్తపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలింపు, ఒకరికి కుకెన్ పాజిటివ్
- ఎన్‌డీపీఎస్ సెక్షన్ల క్రింద కేసు నమోదు
- తదుపరి విచారణ కొనసాగుతుందంటున్న డీసీపీ రాజేంద్రనగర్
- ప్రెస్ నోట్ ద్వారా వెల్లడించిన మోకిలా పోలీసులు




**చేవెళ్ల అక్టోబర్ 27(నినాదం న్యూస్) :** రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న హైదరాబాద్ శివారులోని జొన్నాడ రాజు పాకాల ఫామ్ హౌస్ లో రేవు పార్టీని పోలీసులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలం జన్వాడ గ్రామంలోని రాజ్ పాకాల ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీని నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి వీఐపీల రేవ్ పార్టీలో ఫామ్ హౌస్ నుండి భారీగా డీజే శబ్దాలు రావడంతో స్థానికులు డయల్ 100 కు ఫిర్యాదు చేశారు.ఆ సమాచారంతో ఎస్ఓటి,ఎక్సైజ్ శాఖ,స్థానిక పోలీసులు ఫామ్ హౌస్ పై దాడులు చేసి వీఐపీల రేవ్ పార్టీని భగ్నం చేసి అందరిని అదుపులోకి తీసుకున్నారు.ఆదివారం మోకిలా పోలీసులు ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం... శనివారం అర్ధరాత్రి జన్వాడ రాజ్ పాకాల ఫామ్ హౌస్ లో విఐపిల రేవ్ పార్టీ జరిగిందని,ఆ రేవ్ పార్టీపై ఎస్ఓటి ఎక్సైజ్ శాఖ స్థానిక పోలీసులు మెరుపు దాడి చేసి రేవ్ పార్టీని భగ్నం చేయడం జరిగిందని అన్నారు.7 విదేశీ మద్యం సీసాలు,10 లూస్ భారతీయ మద్యం సీసాలు లభ్యమయ్యాయని,ఈ పార్టీలో 21 మంది పురుషులు,14 మంది మహిళలు ఉన్నట్లుగా గుర్తించామని, మగవా రందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా విజయ్ మాధురి అనే ఒకరికి కొకైన్ పాజిటివ్ గా వచ్చిందని రక్తం పరీక్షల నిమిత్తం అతనిని ఆసుపత్రికి తరలించామని అన్నారు.రాజ్ పాకాల మరియు విజయ్ మాధురి పై మోకిలా పిఎస్‌లో చట్టం 25,27,29 లోని సెక్షన్ 34 కేసు నమోదు చేయబడిందని,హౌస్ట్ రాజ్ పాకాల ఎక్సైజ్ లైసెన్స్ పొందనందున ఎక్సైజ్ చట్టంలోని అతనిపై 34, 34 (1), 9 కేసు చేయడం జరిగిందని,తదుపరి విచారణ కొనసాగుతుందని రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపినట్టుగా మోకిలా పోలీసులు ప్రెస్ నోట్ ద్వారా తెలపడం జరిగింది.

## ఎమ్మెల్యేను కలిసిన అక్షర మహిళా సమాఖ్య సభ్యురాలు



**జగిత్యాల, అక్టోబర్ 27(నినాదం న్యూస్):** జగిత్యాల అర్బన్ మండలం అక్షర మహిళ సమాఖ్య సభ్యులు ఆదివారం ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సెర్ఫ్, ఐకెపికి భవనం లేనందున ఇబ్బందిగా ఉందని అర్బన్ మండల మహిళా సమాఖ్య కు భవనం నిర్మాణానికి స్థలం కేటాయించి,నిధులు మంజూరు చేయాలని ఆదివారం సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,దేశవేని గంగాభవాని, కళావతి, అంబటి జమున,సుమలత, దుంపేట విజయ ,లక్ష్మి, లత ఎల్లవ్వ,తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ మానేరుపై
# వంతెన నిర్మాణం

- ఎమ్మెల్యే విజయ రమణారావు, వొడితల ప్రణవ్‌కు కృతజ్ఞతలు
- పాలాభిషేకం చేసిన విలాసాగర్ గ్రామస్తులు



**జమ్మికుంట, అక్టోబర్ 27 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం విలాసాగర్ మానేరు పై మూడవ వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షనీయమని విలాసాగర్ గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం విలాసాగర్ గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, పలు దశాబ్దాల కాలంగా ఓదెల మండలం రూపు నారాయణపేట జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య ఉన్న మానేరు పై వంతెన నిర్మాణం కావాలని ఎన్నోసార్లు అధికారంలో ఉన్న పార్టీలను కలిసి విన్నవించినప్పటికీ ఈ రెండు గ్రామాల సమస్యను ఎవరు పట్టించుకోలేదని వారు అన్నారు. రెండు గ్రామాల సమస్య లను దృష్టిలో పెట్టుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణారావు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మానేరు పై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. వంతెన నిర్మాణానికి తన వంతు ప్రయత్నం గా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రికి తెలియపరచి గ్రామస్తుల కోరికను తీర్చడంలో తన వంతు పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబుకు విలాసాగర్ గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం జరిగితే పెద్దపెల్లి జిల్లా నుండి జమ్మికుంటకు రాకపోకలు మరింత మెరుగుపడతాయని దీని ద్వారా రైతులకు ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమని వారు 1.5 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ మానేరుపై వంతెన నిర్మాణం చేస్తే పెద్దపెల్లి జమ్మికుంటకు 15 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని రూపు నారాయణపేట పొత్కపల్లి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లడానికి మార్గం సుగమము అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచపల్లి సాగర్ మోరే శివ రాచపల్లి సమ్మయ్య రాజపల్లి శ్రీనివాస్ శశి కుమార్ ఎండి ఇమ్రాన్ మోరే హరి రాచపల్లి రాజకుమార్ చంద్రగిరి కుమార్ రాచపల్లి కొమరయ్య సిరిసేటి ఓదెల గౌడ్, ముంజాల శ్రీనివాస్ గౌడ్, సిరిసేటి శ్రీనివాస్ గౌడ్ ముంజాల సంతోష్ రాచపల్లి ఎల్లయ్య తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

---

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### - సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని అక్టోబర్ 27 (నినాదం న్యూస్):**
మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రెండు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించనున్నట్లు సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మండలంలో ఎక్లాస్ పూర్ లో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉదయం 9.30 గంటలకు మంత్రి ప్రారంభించనున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి సంఘ పాలకవర్గ సభ్యులు, సంబంధిత జిల్లా, మండల అధికారులు, రైతులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కంచలేని ట్రాన్స్‌ఫార్మర్, ఆదమరిస్తే అంతే

- చూసి చూడనట్టుగా విద్యుత్ అధికారులు
- ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందిస్తారా?
- మండిపడుతున్న కేశపల్లి తండా గ్రామ ప్రజలు



**చేవెళ్ల అక్టోబర్ 27 (నినాదం న్యూస్):**
ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులు స్పందించరాని కేశపల్లి తండా గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలంలోని వివిధ గ్రామాలలో కంచె లేని ట్రాన్ఫార్మర్లు ఎన్నో దర్శనం ఇస్తూ ఉంటాయి.ఆయా గ్రామాల పరిధిలో విద్యుత్ ఘాతానికి పశువులు బలైన సంఘటనలు కూడా ఎన్నో చోటు చేసుకోవడం జరిగింది.మండల పరిధిలోని కేశేపల్లి తండా గ్రామపంచాయతీ లో విద్యుత్ ట్రాన్స్ పార్మర్ చుట్టూ కంచె లేక ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఆదివారం గ్రామస్తులు శనార్తి తెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ....గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి భవనం వెనక భాగంలో ఈ ట్రాన్స్ పార్మర్ చుట్టూ కంచె లేకపోవడం ప్రమాదం పొంచి ఉందన్నారు.ఏదైనా సమస్య ఎప్పుడైనా జరగచ్చని ఆవేదన చెందుతున్నారు.బీటీ రోడ్డు మార్గంలో ప్రయాణించే వాహనదారులు అదుపుతప్పి ఈ ట్రాన్స్ పార్మర్ కు తగిలితే ప్రమాదవశాత్తు జరగరాని ప్రమాదం ఏదైనా జరిగే అవకాశం ఉందని,రోడ్డుకు పక్కనే ఉన్న అధికారులు చూసి చూడనట్టుగా వస్తూపోతూ ఉన్నారే తప్ప వాటి పట్ల ఆలోచించడం లేదని మండిపడుతున్నారు.ప్రమాదం జరిగితే తప్ప అధికారులు చర్యలు తీసుకోరా అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పాఠశాలకి వచ్చే విద్యార్థులు రోడ్డుపైకి వెళితే ట్రాన్స్ పార్మర్ పరిసర ప్రాంతాలలో సంచరించినప్పుడు విద్యుత్ షాక్ తగిలే అవకాశం ఉందన్నారు.ఈ ట్రాన్స్ పార్మర్ల దిమ్మెలు చిన్నపిల్లలకి అందే ఎత్తులో ఉండటం అత్యంత ప్రమాదకర మని పేర్కొన్నారు.సమస్య జరిగిన తర్వాత పరిష్కరించడం కాకుండా ముందే సమస్య రాకుండా పరిష్కరించాలని,ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్ పార్మర్ చుట్టూ కంచె వేయించాలని గ్రామస్తులు వేడు కుంటున్నారు.

# మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై షీటీం అవగాహన సదస్సు



**సుల్తానాబాద్, అక్టోబర్ 27 (నినాదం న్యూస్):** రామగుండం సి.పి ఆదేశాల మేరకు,షి టీం ఇంచా ర్జ్ ఏఎస్ఐమల్లన్నఆధ్వర్యంలో సుల్తానాబాద్ మం డలం గర్రెపల్లి గ్రామంలో ఆదివా రం మహిళకు షీ టీం అవగాహన సదస్సునిర్వహించారు.ఈ సంద ర్భంగా షీ టీం స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహ న కల్పిస్తున్నామని అన్నారు.అలాగే మహిళల ర క్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీలవద్ద షీ టీం ని రంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వే ధింపులుగురి చేస్తే మహిళలు విద్యార్థులు భయ పడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివ రాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆ న్లైన్ మోసాలకు లోన్ యాప్ ల జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సై బర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచా రం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమా దం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గర్రెపల్లి గ్రామ మహిళలు పాల్గొ న్నారు.

# అంకిత భావంతో పని చేయండి

- జగిత్యాలలో ఉపాధ్యాయుల సమ్మేళనం
- పీఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి
- వంగ మహేందర్ రెడ్డిని గెలిపించండి




**జగిత్యాల, అక్టోబర్ 27(నినాదం న్యూస్):** అంకిత భావంతో పని చేసి నాణ్యమైన విద్య అందించాలని పీఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి తెలిపారు. పిఆర్టీ యు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు యల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో డిఎస్సి 2024 నూతన ఉపాధ్యా యుల సమ్మేళనం-విద్యా సదస్సును ఆదివారం నిర్వహించారు.ముఖ్య అతిథి పీఆర్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ అంకితభావం తో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల మనుగడ కు కృషి చేయాలని నూతన ఉపాధ్యాయు లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను మేధావుల తీర్చి దిద్దాలని అన్నారు.ఉపాధ్యాయుల ఎన్నో సమస్యలను పీఆర్టీయు సంఘం పరిష్కరించిందని గుర్తుచేశారు .భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, పాఠశాలల అభివృద్ధికి పీఆర్టీయు అధికార ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని ఉపాధ్యాయులను,సభ్యులను కోరారు.కేజీబివి లో పని చేసే మహిళా ఉపాధ్యాయులకు క్యాజ్వేల్ సెలవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. విద్య రంగంలో ఉన్న జీవోల పట్ల, సర్వీస్ సంబందించిన విషయాలను పుట్ట శ్రీనివాస్ రెడ్డి నూతన ఉపాధ్యాయులకు అవగహన కల్పించారు. పిఆర్టీయు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన 290 మంది నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి, సిద్దిపేట అధ్యక్షులు ఇంద్రాసేన రెడ్డి, రాష్ట్ర సొసైటీ అధ్యక్షులు సురేఖ జయప్రద శశికళ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి పాల్గొన్నారు.